రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు

వివరాలు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డికి వివరిస్తున్న అధికారులు

పరిగి, మే 14: పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకులగడ్డలో రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తుంకులగడ్డలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి సంబంధించి టీజీడబ్ల్యూఐడీసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలకు సంబంధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్య అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి నియోజకవర్గంలోనూ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి సంకల్పించారన్నారు. వివిధ విద్యాసంస్థలు గల విద్యారణ్యపురిలో ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణంతో వేలాది మంది విద్యార్థులకు మేలు చేకూరనుందని పేర్కొన్నారు. అనంతరం తుంకులగడ్డలో పరిగి-మక్తల్ రైల్వేలైన్ నిర్మాణానికి సంబంధించి చేపట్టిన సర్వే మార్కింగ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. పరిగి పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో బ్లాక్ ఎ అధ్యక్షుడు సిద్ధాంతి పార్థసారథి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, తహసీల్దార్ ఆనంద్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ పాల్గొన్నారు.

యూరియా వాడకాన్ని తగ్గించాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

కొడంగల్, మే 14: అధికంగా రసాయనలు వాడటం వల్ల మట్టిలో జీవశక్తి తగ్గి దీర్ఘకాలికంగా ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త లక్ష్మణ్, తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డా.టి.రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని రుద్రారం గ్రామ రైతువేదికలో వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూరు, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వానకాలం పంట సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిచికారీ చేసే పురుగుల మందుల వల్ల రైతులకు మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు వంటివి చనిపోతున్నట్లు పేర్కొన్నారు. అధిక యూరియా వాడకం వల్ల ఖర్చులు పెరుగుతాయని, రాను రాను భూ సారంలో మార్పులు ఏర్పడి దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు అవసరం మేరకు ఎరువులు వంటి వాటిని వాడుకోవాలని, యూరియా వాడకాన్ని చాలా వరకు తగ్గించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వాడకం ఎంతే మేలని నేలతో పాటు ప్రకృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే క్రమంలో రైతులు తప్పకుండా ఎరువుల దుకాణం నుంచి రసీదులు తప్పక పొందాలని సూచించారు. అదేవిధంగా వాటిని భద్రపరచుకోవాలని, ప్రకృతి విపత్తు సమయంలో నష్ట పరిహారాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. పంట మార్పిడిని అలవరచుకుంటే భూసారం పెరిగి దిగుబడిని పెంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంబయ్యగౌడ్, గ్రామస్తులు ఆనంద్‌రెడ్డి, సాయిలు, హనుమయ్య, వెంకటయ్యగౌడ్, మండల వ్యవసాయాధికారి తులసి, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీపతిరెడ్డి, సుమ, పావని, అశ్విని, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

మహిళకు కుట్టుమిషన్ అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాస్

పరిగి, మే 14 : సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. పరిగి మండలం రంగాపూర్‌లోని శ్రీ సాయి సేవా కేంద్రంలో విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు పేదలకు మేలు చేకూరుస్తున్నాయన్నారు. విద్యార్థులకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు, కంప్యూటర్ శిక్షణ భవిష్యతులో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణతోపాటు మిషన్‌లు అందించడం అభినందనీయమన్నారు. జడ్పీహెచ్ ఎస్ చిట్యాల్‌లో పదవ తరగతి విద్యార్థిని 539 మార్కులు సాధించడంతో విద్యార్థినిని డీఎస్పీ సన్మానించారు. మహిళకు కుట్టు మిషన్ అందించారు. కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌కుమార్, మాజీ ఎంపీపీ కె.అరవిందరావు, అగస్త్య ఆగ్రో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వీర శ్రీనివాస చౌదరి, అభయ ఫౌండేషన్‌కు చెందిన బాలచంద్ర, సేవా సమితి మాదారం, చేవెళ్లల కన్వీనర్ నాగరాజు, ప్రభాకర్, సత్యసాయి సేవా కేంద్రం నిర్వాహకులు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామ దేవతల జాతరకు రూ.51 వేలు విరాళం



మర్పల్లి, మే 14 : మండలంలోని వీర్లపల్లి గ్రామంలో మూడు రోజుల పాటు గ్రామ దేవతల జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.. ఈ సందర్భంగా మర్పల్లి మాజీ జడ్పీటీసీ మధుకర్ మండల నాయకులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొని రూ.51 వేల నగదును ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, వెంకటేశం, రమేశ్ మిత్ర, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

యాలాల్, మే14: గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నీటి సరఫరాలో ఎలాంటి అలసత్వం వహించవద్దని ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్‌కు ఎంపీవో యాదయ్య సూచించారు. బుధవారం మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ పరిధిలోని పనులు, రికార్డులు, నిధుల నిర్వహణను పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించారు. గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమ ఇంటి నిర్మాణాలు జరిగితే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

అన్నదాతలకు తప్పని తిప్పలు

- కొనుగోలు కేంద్రాల్లో గన్నీబ్యాగుల కొరత
- తూకంలోనూ అవకతవకలు

గన్నీ బ్యాగుల కోసం రైతుల పడిగాపులు

యాలాల, మే14: ప్రస్తుతం యాసంగిలో పండించిన వడ్లను కొనుగోలు చేసేందుకు సెంటర్లను ప్రారంభించారు. రైతులు తమ వడ్లను సంచుల్లో తీసుకొచ్చి కేంద్రాల వద్ద కుప్పలుగా పోస్తున్నారు. అక్కడి నుంచి మిల్లులకు తరలించేందుకు అధికారులు గన్నీ బ్యాగులను సమకూర్చాల్సి ఉంది. మండల పరిధిలో కొన్ని చోట్ల సాగునీరు అందక పంటను పశువులకు వదిలేశారు. బోరుబావులు, ఇతర వనరు లున్న చోట సాగు చేశారు. కష్టించి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసు కువస్తే గన్నీ బ్యాగుల కొరతతో రైతన్నలకు నిరాశే ఎదురవుతున్నది. అకాల వర్షాలకు చేతికందిన పంటను ఎక్కడ కోల్పోవాల్సివస్తుందో అని కలత చెందుతున్నాడు. మండల పరిధిలోని అక్కంపల్లి కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుల కొరతతో రైత న్నలు నరకం చూస్తున్నారు. దీనికి తోడు తూకంలో బస్తాకు 42 కిలోల 800 గ్రా ములు జోకుతున్నారని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల కష్టాన్ని ఈ విధంగా దోచుకోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గన్నీ బ్యాగుల కొరత, తూకంలో హెచ్చు తగ్గులు అధికారులకు కనిపించడం లేదా అని రైతులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిర్వహకులు మాత్రం యాలాల ఐకేపీ సెంటర్‌లో ఎంత ఉంటే అంతే పెట్టి జోకుతున్నామని తెలిపారు.

రైతులు ఆరబెట్టిన ధాన్యం

ఇప్పుడస్తయ్, అప్పుడస్తయ్ అంటుండ్రు

గన్నీ బ్యాగుల కొరత ఎక్కువగా ఉంది. మొదటి విడతగా 8000 గన్నీ బ్యాగులు వచ్చాయి. ఐదు రోజుల నుంచి ఇప్పుడస్తయ్, అప్పుడస్తయ్ అంటుండ్రు. బుధవారం మరో 8000 గన్నీ బ్యాగు లు వచ్చాయి. రోజు టోకెన్‌లు రాస్తున్నారు. వస్తయి వస్తయ్ అని అంటుండ్రూ...ఇక్కడనే కట్ట మీదకూర్చున్నాం . -కొత్త ఆశప్ప, రైతు, అక్కంపల్లి గ్రామం, యాలాల

బార్‌దాను కష్టాలను తీర్చాలి

సరిపడా బార్‌దాను వస్తే రైతులకు మేలు జరుగుతది. బార్‌దాను ప్రాబ్లం చాలా ఉంది. మా ఊరికి 30, 40 వేల బార్‌దాను అవసరం. వడ్ల తూకంతో రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారు. తూ కంలో బస్తాకు 42 కిలోల 800 గ్రాములు జోకడం అన్యాయం. గవర్నమెంటు రూల్స్ ఎట్లుంటే అట్ల జోకాలి

-ఉసుక లస్మప్ప, అక్కంపల్లి గ్రామం, యాలాల

హమాలీల ప్రాబ్లం ఎక్కువగా ఉంది

సెంటర్ ఎట్ల నడిపియ్యాల్నో అట్లే నడిపియ్యండ్రి. దాదాపు సంచికి మూడు కిలోలు ఎక్కువ జోకుతున్నారు. ఇదెక్కడి న్యాయం. క్వింటాలుకు దాదాపు 8 కిలోలు రైతులు నష్టపోతున్నారు. ఇంత అన్యాయమైన జోకుడు మాకు వద్దు. గవర్నమెంటు రూల్స్ ఎట్లుం టే అట్ల జోకాలి. బార్‌దాన్ కష్టాలు మాకు ఎప్పుడు తీరుతాయో...

- నందిపేట కిష్టప్ప, అక్కంపల్లి గ్రామం, యాలాల

చెరువులో పడి వ్యక్తి మృతి

వికారాబాద్, మే 14: చేపల వేటకు వెళ్లి చెరువులో పడి ఒడిశాకు చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బిష్ణుపూర్, నాయబలి, బాలేశ్వర్, ఒడిశాకు చెందిన వ్యక్తి సుశాంత్ మంగరాజ్(47) గత సంవత్సరం నుంచి వికారాబాద్ శివారెడ్డిపేటలోని ఓ కంపెనీలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని అదే కంపెనీలో పని చేసే శశికాంత్.. సుశాంత్ మంగరాజ్ కుమారుడు రాకేశ్ మంగరాజ్‌కు సమాచారం అందజేశాడు. ఎంత సేపటికి తిరిగి రాకపోవడంతో తోటి వారందరూ కలిసి వెతికారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో శివారెడ్డిపేట్ చెరువు నీటిలో మృతదేహం తేలింది. చేపలు పెట్టడానికి వెళ్లి తన తండ్రి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయి ఉండవచ్చని మృతుడి కుమారుడు రాకేశ్ మంగరాజ్ పోలీసుకుల ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో ఘటనలో బాలుడు..

పరిగి, మే 14: చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన పరిగి మండలం మిట్టకోడూర్ గ్రామంలో బుధవారం సాయం త్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఐనాపూర్ శ్రీనివాస్-అనిత దంపతులకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు వినయ్ (10) తోటి స్నేహితులతో కలిసి బుధవారం సాయంత్రం మిట్టకోడూర్ చెరువులోకి దిగాడు. ఒక దగ్గర గుంత పెద్దగా ఉండడంతో నీట మునిగి వినయ్ మృతి చెందాడు. మిగతావారు బయటకు వచ్చా రు. వినయ్ తన అమ్మమ్మ గారి ఊరు రూప్ ఖాన్‌పేట్‌లో 4వ తరగతి చదు వుతున్నాడు. బాలుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కారు, డీసీఎం ఢీ .. వ్యక్తి మృతి

వికారాబాద్, మే 14: కారు, డీసీఎం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వికారాబాద్ సీఐ భీమ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...వికారాబాద్ నుంచి టీఎస్ 34ఎఫ్8621 నంబర్ గల డీసీఎం మన్నెగూడకు వెళ్తుంది. నవాబుపేట మం డలం ఏక్‌మామిడి గ్రామానికి చెందిన ముదిరాజ్ కార్తీక్ కొంత కాలంగా వికా రాబాద్ పట్టణంలో నివసిస్తున్నాడు. కార్తీక్ మన్నెగూడ నుంచి వికారాబాద్‌కు టీఎస్ 34 ఎఫ్4921 నెంబర్ గల బెలోనా కారు లో మంగళవారం రాత్రి 10:30 గంటలకు వస్తున్నాడు. కొత్రేపల్లి గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న డీసీఎంను కారుతో ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కార్తీక్ తలకు, ఇతర భాగాలకు బలమైన గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపు కెరవెళ్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

కులకచర్ల, మే 14: ఈ నెల 16న పూడూరు మండలం కెరవెళ్లిలో నిర్వహించే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పీఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు తుప్పలి ఆనంద్‌కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్‌రాములు పేర్కొన్నారు. బుధవారం కులకచర్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కెరవెళ్లి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న కెరవెళ్లిలో నిర్వహించే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ అభిమానులు, దళిత బంధువులు భారీగా తరలిరావాలని అన్నారు. కార్యక్రమంలో కులకచర్ల మండల దళిత సంఘాల కోశాధికారి శివని చుక్కయ్య, మాజీ అధ్యక్షుడు జె వెంకట్, మండల సంఘం సలహాదారుడు సాల్వీడ్ వెంకట్ పాల్గొన్నారు.

కొత్త అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్

తల్లిదండ్రులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట, మే 14: మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పుమళ్ల ప్రధానో పాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయబృందంతో కలిసి ఏర్పుమళ్ల, సీత్యానాయక్‌తండా, బాయి మీదితాండలో నూతన అడ్మిషన్‌ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రైవేట్ పాఠ శాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, ఉపాధ్యాయబృందం, ఇతర వసతులను వివరించారు. విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,ఉదయం అల్పాహారం, రాగిజావా, మధ్యా హ్న భోజనం,రెండు జతల యూనిఫామ్స్ వంటి అనేక వసతులు ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించారు.

బొంరాస్‌పేట్, మే 14 : మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా మంజూరైన భవన నిర్మాణానికి గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి భూమిపూజ చేశారు. కడా చైర్మన్ వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.90లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నర్సింహులుగౌడ్, మల్లేశం, నర్సింహ, వెంకట్‌రాములుగౌడ్, రాంరెడ్డి, డాక్యానాయక్, వెంకటయ్య, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ ఠాణాను బుధవారం వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, సిబ్బంది పని తీరు, అందుబాటులో ఉన్న వసతులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి , తాండూరు రూరల్ సీఐ నగేశ్ ఉన్నారు.

- పెద్దేముల్, మే 14:

ఆరుగురిని కాటేసిన పిచ్చికుక్క

పరిగి, మే 14: పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. బుధవారం మధ్యాహ్నం గ్రామానికి చెందిన అయి దుగురిని, దోమ మండలం దిర్సంపల్లికి చెందిన మరొకరిని కాటు వేసింది. బుధ వారం గ్రామానికి చెందిన చిన్నారులు హారిక(3), గొల్ల నిత్య(5), నెల్లూరి బాల్ రాజ్, గొట్టం పెంటయ్య, బింగి అమృత మ్మలతోపాటు దిర్సంపల్లి గ్రామానికి చెం దిన మేస్త్రీ పని చేసే వ్యక్తిని కుక్క కాటు వేసింది. వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చిన్నారి హారికను మెడపై, నిత్యను భుజంపై కుక్క కాటు వేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కులకచర్ల, మే 14 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన సారా సుగుణమ్మకు సీఎంఆర్ఎఫ్ కింద 25వేల రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కును బుధవారం కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్ల, మే 14: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు చౌడాపూర్ ఎంపీడీవో సోమలింగం అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని చాకల్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీవో రాజారెడ్డి, చాకల్‌పల్లి ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ నాయకులు శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది మరియు హెచ్చరిక చేయునది ఏమనగా నా క్లయింట్ మెసర్స్ VDR వెంచర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీ వి.వినయ్ రెడ్డి, నివాసం: హైదరాబాద్ వారు దిగువ తెలిపిన వ్యవసాయ భూములను కొనుగోలు మరియు రిజిస్టర్ చేయాలని ఉద్దేశిస్తున్నారు:

పట్టాదారు నుండి కొనుగోలు	ఏరియా ఎక.-గుంటలు	సర్వే నెం.
శ్రీ అబ్దుల్ అబ్బాస్ తండ్రి శ్రీ అబ్దుల్ రజాక్	4-38	397/ఇ
అబ్దుల్ వహాబ్ తండ్రి అబ్దుల్ రజాక్	1-02	397/ఈ
Sh అబ్దుల్లా తండ్రి అబ్దుల్ రజాక్	1-00	397/అ
మొత్తం	7-00	

పైన తెలిపిన యజమానులు మరియు పట్టాదారులు అనగా శ్రీ అబ్దుల్ అబ్బాస్, అబ్దుల్ వహాబ్, Sh అబ్దుల్లా, అందరూ స్వర్గీయ శ్రీ అబ్దుల్ రజాక్ కుమారులు మరియు న్యాయవారసులు, నివాసం: కోట్ల గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, టి.ఎస్. వారి నుండి కోట్ల గ్రామ పంచాయతీ మరియు గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల సర్వే నెం.397/pలో ఎక.7-00 గుంటలు మొత్తం భూమి. నా క్లయింట్ పైన తెలిపిన భూములను కొనుగోలు చేయుటకు అమ్మకం ప్రతిఫలంలో భాగంగా వారికి బయానా మొత్తాన్ని కూడా చెల్లించారు మరియు విడివిడిగా వారితో అమ్మకం ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు.

ఎవరైనా వ్యక్తి/ ఆర్థిక సంస్థలకు యజమానిగా లేదా అగ్రిమెంట్ హోల్డర్‌గా లేదా ఏదేని ఇతర కెపాసిటీగా పైన తెలిపిన ఆస్తులకు సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా హక్కు లేదా టైటిల్ లేదా ప్రయోజనం లేదా క్లెయిం కలిగి ఉన్నచో అతని/ఆమె అభ్యంతరాన్ని దాఖలు చేయవచ్చును మరియు పైన తెలిపిన అమ్మకం లావాదేవీ మరియు ఆస్తిపై ఏదేని అభ్యంతరం/ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ నోటీస్ ప్రచురణ తేదీనుండి 07(ఏడు) రోజులలోగా అన్ని డాక్యుమెంట్ల రుజువుతో సదరు ఆస్తిలో అతని/ఆమె హక్కు లేదా ప్రయోజనంతో దిగువ సంతకదారును సంప్రదించండి. అతని/ఆమె హక్కును వినియోగించుటలో విఫలమైనచో నా క్లయింట్ పైన తెలిపిన ఆస్తులకు సంబంధించి సేల్ డీడ్ అమలుతో ముందుకు సాగుతారు మరియు ఆతరువాత ఎలాంటి క్లెయింలు/ప్రాతినిధ్యములు పరిగణించబడవు/అనుమతించబడవు మరియు అతనికి/ఆమెకు సదరు ఆస్తులపై ఎలాంటి హక్కు ఉండదు.

మొత్తం ఆస్తి: కోట్ల గ్రామ పంచాయతీ మరియు గ్రామం, వెల్దండ మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల సర్వే నెం.397/pలో ఎక.7-00 గుంటలు మొత్తం వ్యవసాయ భూమి యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: అబ్దుల్ వహాబ్ మరియు Sh అబ్దుల్లాకు చెందిన భూమి, దక్షిణం: వసంతపు శ్రీరాములుకు చెందిన భూమి, తూర్పు: 33 అడుగుల రోడ్ (నష్ట), పడమర: Md ఇస్మాయిల్‌కు చెందిన భూమి.

సం/- కె.వి. ప్రసాద్, అడ్వకేట్
ఇం.నెం.1-4-880/2/27/F-503,
ఉదయ్ "సూర్యా క్లాసిక్" అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.13, ఎస్‌బిహెచ్ కాలనీ,
గాంధీ నగర్, హైదరాబాద్-500080, టిఎస్. ఫోన్: 9866248810

ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించండి

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్

బొంరాస్‌పేట్, మే 14:ఆర్‌డీవో శ్రీనివాస్ మండల పరిధి లోని నాగిరెడ్డిపల్లి, కొత్తూర్ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరి శీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యా న్ని వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించి ఓపీఎస్ పూర్తిచేసి ట్రాక్‌షిట్స్ ఎంట్రీచేసి రైతులకు డబ్బులు త్వరగా వచ్చే విధంగా చూడాలని నిర్వాహకులకు సూచించారు. వర్షాలు పడుతున్నందున ధాన్యం తడవకుండా రైతులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో ఏపీఎం సాయన్న, కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962